జీవితంలో
ఎవ్వరినీ 'నా' అని నమ్మకు
ఎవరు ఎప్పుడు ఎట్లా మారిపోతారో
తెలియని కాలం ఇది...
స్వార్థం,అవసరం,
డబ్బు...రాజ్యమేలుతున్న
కాలం ఇది....
తస్మాత్ జాగ్రత్త


# DD9 వార్త

తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com

సంపుటి : 01 సంచిక : 145 ఆదివారం, 11, 2026 , పేజీలు - 06 వెల : 3/-


### గుజరాత్ ఎయిర్ పోర్ట్‌లో అమితాబ్

## బచ్చన్‌కి తప్పిన ప్రమాదం

**గుజరాత్:** సూరత్ ఎయిర్ పోర్ట్‌లో బాలీవుడ్ మెగాస్టార్ అమితా బచ్చన్‌కు పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. సూరత్ విమానాశ్రయానికి అమితా బచ్చన్ చేరుకున్నప్పుడు, ఆయనను చూసేందుకు అభిమానులు ఒక్కసారిగా తరలివచ్చారు. ఆయన తన కారు వైపు వెళ్తున్న సమయంలో కొంతమంది అభిమానులు అత్యుత్సాహంతో సెల్ఫీల కోసం ముందుకు దూసుకురావడంతో అక్కడ తోపులాట జరిగిం ది. జనాల ఒత్తిడితో ఎయిర్ పోర్ట్‌లోని ఒక భారీ అద్దం పగిలిపోయింది.ఈ సంఘటన జరిగే సమయానికి అమితా బచ్చన్ అద్దానికి సమీపంలో ఉన్నారు. సెక్యూరిటీ సిబ్బంది వెం టనే స్పందించి, ఆయనను అప్రమత్తం చేసి సురక్షతంగా కారులోకి తరలించడంతో ప్రమా దం తప్పింది. ఒకవేళ ఆ అద్దం ఆయనపై పడి ఉంటే తీవ్రంగా గాయాలయ్యే అవకాశం ఉండేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ఘటనలో పలువురికి స్వల్పగాయాలు అయ్యాయి. అమితా బచ్చన్, తన స్నేహితుడు సునీల్ షాను కలవడానికి వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. తమ అభిమాన హీరో ప్రమాదం నుంచి తప్పించుకున్న విషయం తెలిసి ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు.



### సోమ్‌నాథ్ చేరుకున్న

## ప్రధాని మోడీ

- సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్'
సెలబ్రేషన్స్‌లో పాల్గొననున్న మోడీ

**అహ్మదాబాద్,జనవరి 10 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్ తదితరులు మిగతా2లో...

### హెచ్-1 వీసా ప్రాసెసింగ్

## ఫీజులు పెంపు

అమెరికా విదేశాంగ శాఖ కీలక నిర్ణయం




**వాషింగ్టన్,10 :** అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులు పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ తాజాగా వెల్లడించింది. కొత్త రేట్స్ మార్చ్ 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. హెచ్-1బీ, ఎల్-1 సహా మిగతా2లో...

# వైద్యులు సామాజిక బాధ్యత మరవ వద్దు

సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలి

ఫెలోస్ ఇండియా కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,జనవరి 10 :** ప్రజలు, సమా జంపై వైద్యులు తమ బాధ్యతను ఎప్పటికీ మరచిపోవద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వైద్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలని.. అయితే, ప్రజల నాడి పట్టుకోవడం మరిచిపోవద్దని సీఎం సూచించారు. హైదరాబాద్ హెచ్‌ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి మిగతా2లో...



### వైద్యులు బిజీగా ఉన్నా...పేదలను

## విస్మరించరాదు

ఒక్కరోజైనా గ్రామాలకు తరలి సేవలు అందించాలి

రంగరాయ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులతో పవన్

**కాకినాడ,జనవరి 10 :** వైద్యులు ఎంత బిజీగా ఉన్నప్పటికీ, కనీసం నెలలో ఒక్క రోజైనా గ్రామీణ, గిరిజన ప్రాంతా లకు వెళ్లి నిరుపేద లకు సేవ అందించాలని వైద్య విద్యార్థుల నుద్దేశించి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోరారు. వైద్య వృత్తి కేవలం ఒక ఉద్యోగం కాదని, అది మాన వత్వంతో కూడిన దైవ కార్యమని పవన్ అన్నా రు. పవన్ కల్యాణ్ శనివారం కాకినాడలో రంగ రాయ మెడికల్ కాలేజ్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పూర్వ విద్యార్థులు మిగతా2లో...



### పోలవరం -నల్లమల సాగర్ లింకు

## ప్రాజెక్టుకు ఆర్థికసాయం

విశాఖపట్నం ఆర్థిక ప్రాంతీయ అభివృద్ధి కేంద్రానికి రూ.5 వేల కోట్లు

ప్రీ బడ్జెట్ బేటీలో ఆర్థికమంత్రిని కోరిన ఎపి ఆర్థిక మంత్రి పయ్యావుల



**న్యూఢిల్లీ,జనవరి 10:** రాజధాని అమరావతి నిర్మాణం, నదుల అనుసంధానం, రాయలసీమ ప్రాంతీయ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. కేంద్ర ప్రీ బ్జడెట్ భేటీలో ఈ మేరకు పలు ప్రతిపాదనలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. విశాఖపట్నం ఆర్థిక ప్రాంతీయ అభివృద్ధి కేంద్రానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలి. నదుల అనుసంధానానికి చేయూత ఇవ్వడంతో పాటు, పోలవరం -నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయండని కోరారు. పోలవరం - నల్ల మల సాగర్ ప్రాజెక్టుకు వచ్చే బడ్జెట్‌లోనే నిధులు కేటాయించాలి. రాజస్థాన్‌లో 11 నదులను అనుసంధానం చేసే రూ.40 వేల కోట్ల ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. అదే తరహాలో.. కరవు పీడిత ప్రాంతాలకు మిగతా2లో...

### మహిళా ఐఎఎస్‌పై

## తప్పడు కథనాలు తగవు

ఇలాంటి కథనాలతో ఆత్మస్థయిర్యం దెబ్బతీయవద్దు

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు




### తెలంగాణలోని ప్రాజెక్టులకు

## ఆర్థిక సాయం చేయండి

ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి

హైదరాబాద్‌లో ఐఐఎ ఏర్పాటకు సహకరించండి

మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి

ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి



**న్యూఢిల్లీ,జనవరి 10 :** ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో బడ్జెట్ సన్నాహక సమావేశం కొనసాగుతుంది. ఈ సమావేశంలో తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు. అంతకుముందుకు ఈ సమావేశంపై డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. రాష్ట్ర అవసరాలు, రాష్ట అంశాలపై సమావేశంలో మిగతా2లో...

### మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి

## బుద్ధి చెప్పడం ఖాయం

రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్

నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం



**హైదరాబాద్,జనవరి 10 :**రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నా రని కేటీఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలకు మిగతా2లో...


### మహిళా అధికారిపై

## తప్పడు వార్తలు

వారి కుటుంబాలు ఎంతగా బాధపడతాయో తెలియదా..?

కొడుకు చనిపోవడంతోనే నేను సగం చచ్చిపోయా..?

మీడియా కథనాలపై మంత్రి కోమటిరెడ్డి అసహనం




### మేడారం జాతరలో

## పక్కాగా వైద్య సౌకర్యం

- భక్తులకు తక్షణ సేవలు
- అందించేలా ప్రణాళిక
- జాతరలో భక్తుల సంఖ్యకు
- అనుగుణంగా మెడికల్ క్యాంపులు
- వైద్యాధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం



**హైదరాబాద్,జనవరి 10 :**మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శనివారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి

మిగతా2లో...

# మహిళా అధికారిపై తప్పుడు వార్తలు

**హైదరాబాద్,జనవరి 10 :** కొందరు మంత్రులపై ఇటీవల వస్తున్న ఆరోపణల్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. కుటుంబాలను ఇబ్బందిపెట్టేలా రాతలు రాయొద్దని హితవు పలికారు. మహిళా ఐఏఎస్‌పైనా దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. మహిళా అధికారులపై పలు మీడియా సంస్థల్లో తప్పుడు కథనాలు ప్రసారం కావడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. మహిళా అధికారులపై చెప్పలేని భాషలో కొన్ని ఛానల్స్, సోషల్ మీడియాలో వార్తలు రాయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. మహిళా అధికారులను బదిలీ చేసే అధికారం సీఎంకే ఉంటుందని.. జిల్లా మంత్రులకు చెప్పి ముఖ్యమంత్రి బదిలీ చేయరని స్పష్టం చేశారు. ఎంతో కష్టపడితే ఐఏఎస్, ఐపీఎస్ అవుతారని.. అలాంటి వారిపై అభాండాలు వేయొద్దని హితవుపలికారు. మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రశంసలు సహజమని.. వాటిని తాము తట్టుకుంటామని.. కానీ ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీ ఎలా తట్టుకుంటుందని మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నించారు. 'మా మీద వేస్తే మేము, మా కుటుంబసభ్యులు, బంధువులు బాధపడతారు. రాసినవారు మేము చేసినట్లు చూశారా?.. దేవుడు అంటే నాకు నమ్మకం.. నేను తెలిసి ఏ తప్పు చేయను. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయా. ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. నన్ను అవమానించి ఏం సాధిస్తారు?. నేను తప్పు చేస్తే దేవుడు శిక్షిస్తాడు' అని అన్నారు. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తప్పుడు వార్తల మీద విచారణ జరిపించాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు. సినిమా టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కొమటిరెడ్డి స్పందిస్తూ.. సినిమా ఇండస్టీ గురించి పట్టించుకోవడం మానేసినట్లు తెలిపారు. సినిమా టికెట్ల ధరల పెంపుపై తన దగ్గరకు రావొద్దని చెప్పానని.. దీంతో ఎవరూ తనను కలవడానికి రావడం లేదని చెప్పారు. పుష్ప సినిమా సందర్భంగా ఓ మహిళ చనిపోవడం బాధాకరమన్నారు. అప్పటి నుంచే టికెట్ల రేట్ల పెంపు కోసం తన దగ్గరకు రావొద్దని చెప్పానని ఆయన అన్నారు. నిన్నటి సినిమాకు టికెట్ల ధరల పెంపు, రేపటి సినిమాకూ టికెట్ రేట్లు పెంచిన విషయం తనకు తెలీదని చెప్పారు. టికెట్ల రేట్ల పెంపుపై తాను సంతకం చేయలేదని స్పష్టం చేశారు. ఆ విషయంలో ఏం జరుగుతుందో తెలీదని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వాహనాలతో రోడ్లపై రద్దీ పెరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

బాటిల్ నెక్ ప్లేస్ ఉన్న వద్ద జామ్ ఎక్కువ అవుతోందన్నారు. ఈసారి 12 లక్షల వాహనాలు వెళతాయని అంచనా వేసినట్లు తెలిపారు. ఈరోజు నుంచి ట్రాఫిక్ జామ్ ఉంటుందని.. రద్దీ ఎక్కువ ఉన్నప్పుడు టోల్ ఛార్జీ లేకుండా గేట్ ఎత్తేయాలని చెప్పామని అన్నారు. ప్రత్యామ్నాయ రూట్స్‌లో ప్రయాణికులు వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు. ప్రతీ 20 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమర్జెన్సీ కోసం ఒక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రమాదం జరిగితే అవసరమైతే హెలికాప్టర్‌లో హాస్పిటల్‌కు తరలిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

## వైద్యులు బిజీగా ఉన్నా...పేదలను విస్మరించరాదు

(మొదటి పేజీ తరువాయి)

రూ.10.11కోట్లతో నూతన భవనాన్ని నిర్మించడానికి ముందుకు రావడం ఎంతో అభినందించాల్సిన విషయం అన్నారు. ప్రతి కళాశాల పూర్వ విద్యార్థులు ఇలా ఆలోచిస్తే ఏ కళాశాలా ప్రైవేటు పరం కాదని, యువతలో విశాల దృక్పథం రావాలని ఆకాంక్షించారు డిప్యూటీ సీఎం పవన్. విద్యావంతులు కులమతాలకు అతీతంగా సమాజం గురించి ఆలోచించాలని, ఇరుకు మనస్తత్వాలు అభివృద్ధికి ఆకటంటంగా మారుతాయని పవన్ కల్యాణ్ అన్నారు. అరకు ప్రాంతంలో సికిల్ సెల్ అనీమియా బాధితుల కోసం దాతల సహకారంతో బ్లడ్ బ్యాంక్ నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఇదే సందర్భంగా రాంకోసలో ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్య నిపుణులు తమ సేవలు విస్తరించాలని సూచించారు. విద్యావంతులు కులమతాలకు అతీతంగా ఆలోచించాలని డిప్యూటీ సీఎం కోరారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఎంతో కృషి చేస్తున్నారంటూ పవన్ ప్రశంసించారు. వైద్యులు మానవతాదృక్పథంతో ప్రజా సేవ చేయాలని సూచించారు. డాక్టర్లు.. ఎంత బిజీగా ఉన్నా నెలలో ఒకసారైనా గిరిజన ప్రాంతాలకు వెళ్లాలన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని శనివారం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించారు. సుద్దగడ్డ కాలువపై నిర్మించిన వంతెన పనుల నాణ్యతను పరిశీలించి.. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సుద్దగడ్డ కాలువపై పవన్ ఆదేశాలతో రూ.3.05 కోట్ల అంచనా వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ఈ వంతెన నిర్మించింది. 2024 సెప్టెంబర్‌లో ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనలో భాగంగా హౌసింగ్ కాలనీ సందర్శనకు వచ్చిన సందర్భంలో వరద ముంపులో ఉంది. పడవపై వెళ్లి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువకు వరద వచ్చిన ప్రతిసారి ముంపునకు గురవుతోందని, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని హౌసింగ్ కాలనీ వాసులు చెప్పారు. ఆ సందర్భంలో కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించి హామీ నెరవేర్చారు.

## పోలవరం -నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకు ఆర్థికసాయం

(మొదటి పేజీ తరువాయి)

తాగునీరు, పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకు రూ.58,700 కోట్ల ప్రాథమిక అంచనాలతో చేపట్టే... పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు కేంద్రం తోడ్పాటు అందించాలని పయ్యావుల కేశవ్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి అత్యధిక స్థాయిలో రెవెన్యూ గ్రాంటులు మంజూరు చేయాలి. సాస్కి, పూర్వోదయ పథకాల కింద నిధులు కేటాయించాలని అన్నారు. ఏప్రిల్ 1 నుంచి 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమల్లోకి వస్తున్నందున అత్యధిక రెవెన్యూ గ్రాంట్లతో పాటు, భారీ మొత్తంలో పన్నుల పంపిణీ చేయాలి. సాస్కి పథకం కింద రాష్ట్రాల్లో మూల ధన పెట్టుబడులకు ప్రత్యేక సాయం చేయాలన్న కేంద్రం నిర్ణయం శుభ పరిణామం. ఈ పథకం కింద వచ్చే ఏడాది కూడా అధిక కేటాయింపులు కొనసాగించాలి. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, జీవనోపాధి కల్పించే ప్రాజెక్టులకు అనుగుణంగా పూర్వోదయ మార్గదర్శక సూత్రాలను అమలు చేయాలి. వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని అమలు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో సూచించారు.

దీనిలో భాగంగా.. రాయలసీమ హార్టికల్చర్ అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలి. వచ్చే మూడేళ్లలో రూ.41 వేల కోట్లతో రాయలసీమ ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయడం వల్ల అది అంతర్జాతీయ హార్టి కల్చర్ కేంద్రంగా మారుతుందన్నారు. గతేడాది కేంద్రం అందించిన రూ.15 వేల కోట్లతో అమరావతి నిర్మాణం తిరిగి ప్రారంభమైంది. కేంద్ర నిధులకు తోడు.. హడ్కో, నాఫెడ్ ఎజెన్సీల నుంచి లభించే నిధులు రెండో దశలో కూడా అందేందుకు తొడ్పాటు అందించాలి.

## మేడారం జాతరలో పక్కాగా వైద్య సౌకర్యం

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాలలో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. తక్షణమే మేడారం వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్‌ను మంత్రి ఆదేశించారు. భక్తులు మేడారం బయలుదేరిన దగ్గరి నుంచి.. అమ్మవార్లను దర్శించుకుని క్షేమంగా ఇళ్లకు చేరేంత వరకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మేడారం చేరుకునే అన్ని రూట్లలోనూ మెడికల్ క్యాంపులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ÷ూతరలో అత్యవసర వైద్య సేవల కోసం మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో 50 పడకలతో కూడిన ప్రధాన హాస్పిటల్ (శ్రీ సమ్మక్క సారలమ్మ వైద్యశాల) ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీనికి అదనంగా జంపన్న వాగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద 6 పడకల సామర్థ్యంతో రెండు మినీ హాస్పిటళ్లు, జాతర పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చే 8 ప్రధాన రూట్లలో, ఎక్కడా వైద్య సేవలకు లోటు రాకూడదని మంత్రి సూచించారు. ఇందుకోసం 42 ఎన్-రూట్ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హనుమకొండ ? మేడారం రూట్‌లో అత్యధికంగా 9 క్యాంపులు, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే భక్తుల కోసం 6 క్యాంపులు, భద్రాచలం రూట్‌లో 5 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అయితే.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి భారీగా వైద్య సిబ్బందిని మోహరించాలని మంత్రి ఆదేశించారు. పూర్వ వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి మొత్తం 3,199 మంది సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఇందులో 72 మంది స్పెషలిస్టులు, 42 మంది లేడీ డాక్టర్లతో కలిపి 544 మంది వైద్యులు విధుల్లో ఉంటారు. వీరికి తోడుగా 2,150 మంది పారామెడికల్ సిబ్బంది (నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు) షిఫ్టుల వారీగా 24 గంటల పాటు సేవలు అందించనున్నారు. గుండెపోటు, ప్రమాదాల వంటి అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్లో చికిత్స అందించేలా 35 అంబులెన్సులను సిద్ధం చేశామని ధికారులు తెలిపారు. మెరుగైన వైద్యం అవసరమైతే పేషెంట్లను ములుగు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు, వరంగల్ ఎంజీఎంలకు తరలించాలని మంత్రి సూచించారు. ఈ రెండు హాస్పిటళ్లలో నెల రోజుల పాటు డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. చిన్నపిల్లల మందుల దగ్గరి నుంచి పాముకాటు విరుగుడు ఇంజెక్షన్ల వరకు 248 రకాల మందులు, సర్జికల్ సామాగ్రిని ద్వారా ముందస్తుగానే సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే జనవరి 25వ తేదీ నుంచి అన్ని వైద్య శిబిరాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా ప్రణాళిక రూపొందించా మన్నారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

పార్టీని సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నేతల సమావేశంలో పార్టీ నేతలకు పురపాలక ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల పైన కేటీఆర్ దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని పారిశుద్ధ్య నుంచి మొదలుకొని ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి?ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒకటి లేదని కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్, మోడల్ మార్కెట్ల వంటి ప్రతి ఒక్క కార్యక్రమానికి నిధులు ఆపివేయడంతో అన్ని కార్యక్రమాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వ్యవసాయనం గాని సంక్షోభంలోకి నెడుతూ.. మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను? ఇచ్చిన నిధులను వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ నేతలకు కేటీఆర్ సవాలు చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పార్టీ తరఫున చేసుకోవాల్సిన ఏర్పాట్లను ప్రజల ముందు ఉంచాల్సిన వివిధ అంశాలను కేటీఆర్ ఈ సందర్భంగా పార్టీ నేతలకు తెలియజేశారు. రెండు జిల్లాలకు సంబంధించిన ప్రతి మున్సిపాలిటీలోని క్షేత్రస్థాయి పరిస్థితులపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను, అధికార దుర్వినియో గాన్ని తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని.. ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లోనూ మరింత మెరుగైన

## సోమ్‌నాథ్ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సోమనాథ్‌కు ప్రధాని బయలుదేరారు. ప్రధాని తన పర్యటనలో ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొనున్నారు. అనంతరం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో పాల్గొంటారు. సోమనాథ్ ఆలయంపై 1026లో గజనీ మహ్మద్ దాడి చేసి విధ్వంసం చేశాడు. పలువురు విదేశీ పాలకులు కూడా ఆలయంపై దాడి చేసి దోచుకున్నారు. అప్పట్నించి ఆలయ పునరుద్ధరణ పనులతో సోమనాథ్ ఆలయం తన వైభవాన్ని చాటుకుంటూనే ఉంది. అయితే మొదటిసారి జరిగిన దురాగతానికి వెయ్యేళ్లు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరుతో ఏడాదంతా వివిధ కార్యక్రమాలను తలపెట్టారు. ఈనెల 8 నుంచి 11 వరకూ వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది సాధువులు ఈ ఉత్సవాల్లో పాల్గొని ఆలయ ఆవరణలో జరిగే 72 గంటల ఓంకార (క్షప) ఉచ్ఛరణ కార్యక్రమంలో పాల్గోనున్నారు. సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా డ్రోన్ షో, మంత్ర పఠనం ప్రత్యేక ఆకర్షణలు కానున్నారు. సర్దార్ పటేల్ సారథ్యంలో 1951లో ఆలయ పునర్నిర్మాణం జరిగి భక్తుల సందర్శన కోసం తలుపులు తెరుచుకున్నారు. 2026లో 75వ వసంతానికి చేరుకోవడంతో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 'భారతీయ నాగరికత అజేయ సంకల్పం, బలానికి గొప్ప నిదర్శనం సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం. మన ఆధ్యాత్మిక సంప్రదాయానికి శక్తివంతమైన చిహ్నం. సంపూర్ణ విశ్వాసం, ఉత్సుకత, భక్తితో యావద్దేశం స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను జరుపుకొంటోంది' అని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. సోమనాథ్ ఉత్సవాల్లో భాగంగా జనవరి 11వ తేదీ ఉదయం 9.45 గంటలకు జరిగే శౌర్యయాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గోనున్నారు. సోమనాథ్ ఆలయాన్ని శతాబ్దాలుగా కాపాడుకుంటున్న యోధుల సంస్మరణగా ఈ శౌర్యయాత్ర నిర్వహిస్తున్నారు. ధైర్యం, త్యాగం, శౌర్యానికి ప్రతీకలుగా 108 అశ్వాలు ఈ యాత్రలో పాల్గొంటాయి. సాయంత్రం జరిగే ఓంకార మంత్రోచ్ఛరణ కార్యక్రమంలోనూ ప్రధాని పాల్గొంటారు. ఆలయ చరిత్ర, భారతదేశ సమున్నత ఆధ్యాత్మిక విలువలపై జరిగే పబ్లిక్ ప్రోగ్రాంలో ఆయన ప్రసంగిస్తారు.

## హెచ్-1 వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

పలు రకాల వీసా దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను వేగవంతం చేసేందుకు అమెరికా ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును చార్జ్ చేస్తుంటుంది. హెచ్-1బీ లాంటి వీసాల విషయంలో గతంలో 2,805 డాలర్లుగా ఉన్న ప్రీమియం ఫీజు ప్రస్తుతం 2,965కి పెరిగింది. విదేశీ ఉద్యోగుల వీసా దరఖాస్తు పరిశీలనను వేగవంతం చేసేందుకు అమెరికా సంస్థలు ఈ ఫీజును చెల్లిస్తుంటాయి. ఇక ఎఫ్-1, జే-1వంటి వీసాల ప్రీమియం ఫీజు కూడా 1,965 డాలర్ల నుంచి 2,075 డాలర్లకు పెరిగింది. 2023 జూన్ నుంచి 2025 జూన్ మధ్య కాలంలో పెరిగిన ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ పేర్కొంది. జాబ్స్ మారే వారు, వీసాలను రెన్యూవల్ చేసుకునే విదేశస్తులపై ఈ పెంపు భారం పడనుంది. ఫీజు పెంపుతో వచ్చే అదనపు నిధులతో తమ కార్యకలాపాలను మరింత సరళతరం చేసేందుకు వినియోగిస్తామని ప్రభుత్వం తెలిపింది. వీసా దరఖాస్తుల బ్యాక్‌లాగ్స్ తగ్గడంతో పాటు వీసా దరఖాస్తుల పరిశీలన ఇతర సేవలు మరింత వేగవంతం అవుతాయని చెప్పింది. వీసా సేవలకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ధరలు సరిదిద్దడమే తమ లక్ష్యమని కూడా వెల్లడించింది. వలసల కట్టడికి ఇప్పటికే అమెరికా ప్రభుత్వం వివిధ మార్గాలను అనుసరిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. వీసా నిబంధనలు ఉల్లంఘిస్తే చిక్కులు తప్పవని ఇటీవల భారతీయ ఎంబసీ ఎక్స్ వేదికగా హెచ్చరించిన విషయం తెలిసిందే.

## తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ఆర్థికమంత్రి దృష్టికి తీసుకెళ్తానని? వాటి పై ప్రతిపాదనలు ఇస్తామని అన్నారు. రాష్ట ప్రయోజనాలకు సంబంధించి (విద్య) యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు, వైద్యం ,మౌలిక సదుపాయాలపై సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. తెలంగాణలో నిర్మించే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, రీజనల్ రింగ్ రోడ్, మూసి ప్రక్షాళన, మెట్రో రైలు , జాతీయ ఉపాధి హామీ పథకం , యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటుకు ఆర్థిక సహకారాన్ని కోరుతామన్నారు.

## వైద్యులు సామాజిక బాధ్యత మరవ వద్దు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గుండె జబ్బులను నివారించే మిషన్‌లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాలసీలు మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని.. సూచనలు ఇవ్వాలని సీఎం పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు.. వైద్యులు స్వచ్ఛందంగా సీపీఆర్ నేర్పిస్తే చాలా మంది ప్రాణాలు కాపాడగలరని సీఎం అభిప్రాయపడ్డారు. తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ.. సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌నని సీఎం వ్యాఖ్యానించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్యులు కలిసి పనిచేద్దామని సీఎం అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ అనుబంధ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలోనే అత్యుత్తమంగా తెలంగాణ ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

## మహిళా ఐఏఎస్‌పై తప్పుడు కథనాలు తగవు

- ఇలాంటి కథనాలతో ఆత్మస్థయిర్యం దెబ్బతీయవద్దు
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు

**హైదరాబాద్,జనవరి 10** తెలంగాణకు చెందిన మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియాలో తప్పుడు కథనాలు ప్రసారమవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చ చేయడం బాధాకరమని అన్నారు. వాస్తవానికి దూరంగా కథనాలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఎంతో కష్టపడితే తప్ప మంత్రులు ఈ స్థాయికి చేరుకోరని.. అలాంటి వారిపై మీడియా సంస్థలు నిరాధారమైన వార్తలను ప్రచురించడం మానేయాలని విజ్ఞప్తి చేశారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. శ్రీరాముడికి బీజేపీలో సభ్యత్వం ఉందా? అని ప్రశ్నించారు. రాముడి పేరును వాడుకునే హక్కు బీజేపీకి ఎక్కడిదని నిలదీశారు. రాజకీయాల్లోకి దేవుడిని లాగడం మంచిది కాదని హితవు పలికారు. ఓట్ల కోసం దేవుడిని వాడుకోవడం సరికాదని చెప్పుకొచ్చారు మహేశ్ కుమార్ గౌడ్. 'కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణా యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. మేం రెండేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో శ్వేతపత్రం విడుదల చేస్తాం. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. కవిత వ్యవహారంతో కేటీఆర్, హరీశ్‌రావు బాధపడుతున్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతి బాగోతంపై కవిత నిజాలు చెబుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుస్తాం, పంచాయతీ ఎన్నికల్లో 70 శాతం స్థానాలు గెలిచాం. కంటోన్‌మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచాం. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోందన్నారు. పేర్లు మార్చడం వల్ల ప్రజలకు వచ్చేదేమీ లేదు. పేర్ల మార్పునకు ముందు ఆయా జిల్లాలకు ఏమేం చేశారో చెప్పాలి. ప్రజల దృష్టి మళ్లించేందుకే పేరు మార్పు అంశాన్ని తెరపైకి తెస్తున్నారు' అని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# నేడు హనుమాన్ మందిరం వద్ద మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీ.

**బజార్ హత్నూర్, జనవరి 10(డిడి9వార్త న్యూస్):-** బజార్ హత్నూర్ గ్రామములో సంక్రాంతి పండుగ సందర్బంగా ప్రతి సంవత్సరము లాగే ఈ ఏడు కూడ ఎన్ఆర్ఐ చట్ల నంద కుమార్ ప్రోత్సాహంతో హనుమాన్ మందిరం పక్కన నేడుతేధీ (11/01/2026)ఆదివారం రోజు ఉదయం 11గంటలకు మహిళలకు ముగ్గుల పోటీలుశీటవని నిర్వాహకులు తెలిపారు. ముగ్గుల పోటీలవిజేతలకు ప్రథమ బహుమతి రూపాయలు 2500,రెండవ బహుమతి రూపాయలు 2000,మూడవ బహుమతి రూపాయలు 1500 నగదు బహుమతులు అందచేస్తారని చెప్పారు.ఎన్ఆర్ఐ చట్ల నందకుమార్ హిందూ స్నేహితుల అట్లాంటా బృందం వారు అందచేస్తారని తెలిపారు. గత ఏడాదిలో ఉన్న నిబంధనలు ఈ ఏడు కూడా




# నరసింహుని జాతరకు సర్వం సిద్ధం చేయండి

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :** ఎడపల్లి మండలంలోని జానకంపేట్ శివారులో కొలువుదీరిన శ్రీ లక్ష్మనరసింహస్వామి ఆలయ 2026 జాతర బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వేణు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ అనురాధ కిషన్ గౌడ్, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా భక్తులు తరలివచ్చే ఈ జాతరలో ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని కోరారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం తాగునీరు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కోరారు. ఉత్సవాలు విజయవంతం అయ్యేలా అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

# ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా సహకరించాలి : మున్సిపల్ కమిషనర్



**బోధన్,నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :** రానున్న మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని బోధన్ మున్సిపల్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమ నిబంధనలు, పోలింగ్ విధానంపై వారికి వివరించారు. ఎన్నికల ప్రచార సమయాల్లో రాజకీయ పార్టీలు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని కమిషనర్ సూచించారు. అనుమతించిన వేళల్లోనే ప్రచారం నిర్వహించాలని, ఎక్కడా ఉద్రిక్తతలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితా లేదా ఇతర సాంకేతిక అంశాలపై ఏవైనా సందేహాలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల పట్టణ అధ్యక్షులు, ముఖ్య ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాలూర మండలంలో పోలీసుల విస్తృత తనిఖీలు



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సాలూర మండలంలోని పలు కిరాణా దుకాణాలు, జనరల్ స్టోర్లలో పోలీసులు శనివారం విస్తృత తనిఖీలు చేపట్టారు. గాలిపటాల ఎగురవేయడానికి ఉపయోగించే నిషేధిత చైనా మాంజా పై ఆంక్షలు ఉన్నాయని పర్యావరణానికి, పక్షలకు, ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు ముప్పు కలిగించే నైలాన్/చైనా మాంజాను విక్రయించిన నిల్వ ఎష్ట్రవంటఋఖు కఠిన చర్యలు తీసుకుంటామని బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి హెచ్చరించారు. పండుగ పూట విషాదాలు చోటుచేసుకోకుండా ఉండాలంటే వ్యాపారులు చట్టానికి సహకరించాలని కోరారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ ముందస్తు తనిఖీలు చేపట్టినట్లు వివరించారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలకు ప్రమాదకరమైన మాంజా కొనివ్వకుండా జాగ్రత్త పడాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

# సీపీఐ ఆధ్వర్యంలోకామ్రేడ్ నరాల నారాయణ వర్ధంతి వేడుకలు





**ఆదిలాబాద్ జిల్లా: జనవరి10,(డిడి9 వార్త న్యూస్)**
భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ సర్పంచ్ దివంగత కామ్రేడ్ నరాల నారాయణ 15 వ వర్ధంతి వేడుకలను సీపీఐ ఆధ్వర్యంలో శనివారం ఇచ్చోడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి కార్యకర్తలు పూల మాలలు వేసి నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇచ్చోడ మండల సీపీఐ ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య మాట్లా డారు. 1950లో సీపీఐ పార్టీ సభ్యత్వం పొందినారని, నిజాం పరిపాలన వ్యతిరేక సాయుధ పోరాట యోదు డిగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సీపీఐ జిల్లా కార్య దర్శిగా పదవి చేపట్టి అటు పార్టీ బలోపేతం కోసం,అహర్నిశలు కష్టపడి ఎంతో కృషి చేశారనీ పేర్కొన్నా రు. నేటి కాలంలో వివిధ పార్టీల నాయకులు పదవుల కోసం పార్టీలు మారుతున్నారని, దివంగత నరాల నారాయణం మాత్రం తన చివరి శ్వాస వరకు కమ్యూ నిస్టు పార్టీలో ఉన్నారని అన్నారు. బోథ్ తాలూకాలో పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మర ణీయని అన్నారు. కోకస్ మన్నూర్ గ్రామ మొదటి సర్పంచ్ గా ఏకదాటి గా 18 ఏళ్ళు పని చేశారని, జనం కోసం ఎర్ర జెండా గుండెల్లో ఒదిగినారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు నరాల రమణయ్య, చౌహాన్ సుభాష్, విజయ్ కుమార్, నాగ న్న, దత్తు, రాందాస్, మోహన్, షబ్బీర్, ఇస్మా యిల్, సదానందం, డీ. రమ ణ, బీసీ జేఏసీ మండల ప్రధాన కార్యదర్శి పిల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో 73 పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు!



**హైదరాబాద్,జనవరి,10,డిడి9వార్త న్యూస్:-**
దేశ రాజకీయ చరిత్రలో 2026 ప్రత్యేకంగా నిలిచిపోయే అవకాశం కల్పిస్తుంది,రాజ్యసభ నుంచి ఈ ఏడాదిలో ఏకంగా 73 మంది రిటైర్డ్ కానున్నారు. వాళ్ల వివరాలను రాజ్యసభ సచివాలయం పార్లమెంటరీ బులిటెన్ ద్వారా వెల్లడించింది, వీళ్లలో దిశాబ్దాలుగా రాణిస్తూ రాజకీయ దురంధరులుగా పేరున్న నేతలు కూడా ఉన్నారు. రాజ్యసభలో ఈ ఏడాది మార్చి నుంచి నవంబర్ మధ్య కాలంలో 73 మంది ఎంపీలు సభ్యులు తమ పదవీ కాలాన్ని పూర్తి చేసుకోనున్నారు.ఈ సభ్యుల పదవీ విరమణతో పలు రాష్ట్రాల నుంచి ఖాళీలు ఉంటాయి. ఈ 73 మంది సభ్యులలో అత్యధికంగా ఉత్తరప్రదేశ్ నుంచి 10 మంది ఉన్నారు. మహారాష్ట్ర నుంచి ఏడుగురు, తమిళనాడు నుంచి ఆరుగురు సభ్యులు పదవీ విరమణ చేస్తున్నారు. పశ్చిమబెంగాల్, బిహార్ రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరి నుంచి ఐదుగురు చొప్పున సభ్యులు బయటకు వెళ్తున్నారు.ఆంధ్రప్రదేశ్, ఒడిశా, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల నుంచి నలుగురు చొప్పున రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. అసోం, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి ముగ్గురు చొప్పున సభ్యులు తమ పదవీ కాలాన్ని పూర్తి చేసుకుంటున్నారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, హరియాణా, జార?ండ్ రాష్ట్రాల నుంచి ఇద్దరు చొప్పున సభ్యులు పదవీ విరమణ చేస్తున్నారు. హిమాచల్‌ప్రదేశ్, మణిపుర్, మేఘాలయ, మిజోరం, అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరు చొప్పున సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు.ఏపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన వైఎస్సార్‌సీపీకి చెందిన అయోధ్య రామి రెడ్డి, పరిమళ్ నత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబోస్, అలాగే టీడీపీకి చెందిన సానా సతీష్‌బాబు తమ పదవీకాలాన్ని పూర్తి చేసుకోనున్నారు. ఈ నాలుగు స్థానాలూ రాబోయే ఎన్నికల్లో కూటమి పార్టీలకే దక్కే అవకాశాలు న్నాయని భావిస్తున్నారు. ఇక తెలంగాణ విషయాని కొస్తే, బీఆర్ఎస్ సభ్యుడు కేఆర్ సురేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన కేశవరావు రాజీనామాతో జరిగిన ఉప ఎన్నికలో గెలుపొందిన సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కూడా పదవీ విరమణ చేయనున్నారు. తెలంగాణలో ఉన్న రెండు రాజ్యసభ స్థానాలను అధికార పార్టీ కాంగ్రెస్ గెలుచుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే త్వరలో ఖాళీ కానున్న 73 సీట్లకు ఫిబ్రవరిలో రాజ్యసభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది, ఏప్రిల్ నెలలో తొలి విడత నవంబర్ లో రెండో విడతలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

# సునీల్ రెడ్డిపై చౌకబారు ఆరోపణలు వద్దు

### ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి తీరుపై కాంగ్రెస్ నేతల ధ్వజం



**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :**
రాజకీయ లబ్ధి కోసం ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం మానుకోవాలని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం బాల్కొండ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి సునీల్ రెడ్డిపై ఎమ్మెల్యే చేస్తున్న నిరాధార ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆరెంజ్ ట్రావెల్స్‌కు సంబంధించిన జీఎస్టీ అంశంపై చట్టపరంగా విచారణ జరుగుతున్న తరుణంలో, దానిని రాజకీయాలకు ముడిపెట్టడం సరికాదని అనిల్ గౌడ్ పేర్కొన్నారు. వాస్తవాలతో సంబంధం లేకుండా సునీల్ రెడ్డిపై బురదజల్లే ప్రయత్నం చేయడం ఎమ్మెల్యే అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించాల్సింది పోయి, వ్యక్తిగత దూషణలకు దిగడం హేయమన్నారు. బాల్కొండ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సునీల్ రెడ్డి పని చేస్తున్నారని, ఆయనకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే ఇటువంటి విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రాజకీయ ఆరోపణలు పక్కన పెట్టి, ప్రజల సమస్యల పరిష్కారం, సంక్షమం మరియు అభివృద్ధిపై ఎమ్మెల్యే దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మెండోరా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తింటి ముత్యం రెడ్డి, వేల్పూర్ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి, బాల్కొండ అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడ్, ముప్కాల్ మండల అధ్యక్షుడు మగిడి ముత్యం రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# బిసిల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి : ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :** వెనుకబడిన తరగతుల సంక్షమం, హక్కుల సాధన కోసం బిసి ఉద్యోగులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డా.ఆర్.భూపతిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా బిసి ఉద్యోగుల సంఘం రూపొందించిన నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జాతీయ బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. బిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల పరిరక్షణకు సంఘం నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షంచారు. ప్రభుత్వ పథకాలు క్షత్రస్థాయిలోకి వెళ్లడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షమ సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్, బిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కరిపే రవీందర్, కార్యదర్శి మంత చంద్రమోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణరెడ్డి పాల్గొన్నారు. అలాగే సంఘం ముఖ్య సలహాదారులు బుస్స ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు భూమన్న, శ్రీనివాస్, మధుసూదన్, వినోద్ కుమార్, పద్మ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# సునీల్ రెడ్డిపై విషప్రచారం మానుకోవాలి



**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :** బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ వ్యక్తిత్వాన్ని కించపరిచేలా బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. శనివారం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్, మండల అధ్యక్షుడు సుంకెట రవి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆరెంజ్ ట్రావెల్స్ జీఎస్టీ అంశంపై క్లారిటీ ఇస్తూ.. సునీల్ కుమార్ న్యాయబద్ధంగా కట్టాల్సిన 5% పన్నును చెల్లించారని, అయితే అధికారులు 12% కట్టాలని ఒత్తిడి చేయడం వల్లే ఈ వివాదం తలెత్తిందని పేర్కొన్నారు. న్యాయస్థానం ఈ కేసును కొట్టివేయడమే ఆయన నిజాయితీకి నిదర్శనమన్నారు. మా నాయకుడు సునీల్ రెడ్డి రాజకీయాల్లోకి రాకముందే కోటీశ్వరుడు. ప్రజలకు సేవ చేయడానికే ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. కానీ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, ఆయన అనుచరులు కేవలం సంపాదనే లక్ష్యంగా పని చేస్తున్నారని విమర్శించారు. 2014కు ముందు వారి ఆర్థిక స్థితిగతులు ఏంటి? ఇప్పుడు వారి ఆస్తులు ఎలా పెరిగాయో ప్రజలందరికీ తెలుసని ప్రశ్నించారు. ఆరెంజ్ ట్రావెల్స్ సంస్థ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు గెలుచుకుందని, కరోనా కష్టకాలంలో సునీల్ రెడ్డి వేలాది మంది పేదలకు ఉచితంగా ఆహారం, సరుకులు అందించి అండగా నిలిచారని గుర్తు చేశారు. సునీల్ రెడ్డికి పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ తన సొంత మీడియా ద్వారా బురద జల్లే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా విషప్రచారం మానుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివన్నోళ్ల శివ కుమార్, కార్యదర్శి తక్కూరి దేవేందర్, మోర్తాడ్ మండల అధ్యక్షుడు ముత్యాల రాములు, జిల్లా కిసాన్ ఖేత్ ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెం గంగాప్రసాద్, సర్పంచ్ రేవతి గంగాధర్ మరియు ఇతర మండల నాయకులు, పాల్గొన్నారు.

# బాల్కొండ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :**
ఒకప్పుడు దక్షణ భారతదేశంలోనే రెండో రాజధానిగా విరాజిల్లిన నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ (అల్లకొండ/వల్లకొండ) ఖిల్లాను పురావస్తు శాఖ తక్షణమే పరిరక్షంచి, పర్యాటక కేంద్రంగా మార్చాలని రచయిత బ్రాహ్మరౌతు నర్సింగ్‌రావు డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన 'కొత్త తెలంగాణ' సదస్సులో ఆయన పాల్గొని, పురావస్తు శాఖ డైరెక్టర్ డాక్టర్ కూతడి అర్జున్ రావుతో పాటు ఇతర ఉన్నతాధికారులకు వినతిపత్రం సమర్పించారు. అల్లకొండ ఊరు ఉద్భవం - ఐదు ఆలయాల ప్రసిద్ధి పుస్తక రచయితగా బాల్కొండ చరిత్రపై లోతైన అధ్యయనం చేసిన నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. క్రీ.శ. 1059లో అల్లయ్య, కొండయ్యల నేతృత్వంలో ఈ పురాతన కోట ఏర్పడిందని వివరించారు. ప్రస్తుతం ఈ చారిత్రక కట్టడాలు చెట్ల పొదలతో పగుళ్లు ఇచ్చి శిథిలమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖిల్లా చుట్టూ ఉన్న రక్షణ కందకాలు యథేచ్ఛగా ఆక్రమణలకు గురవుతున్నాయని, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గత ఐదేళ్లుగా ఖిల్లా మరమ్మత్తుల కోసం అధికారులకు విన్నవిస్తున్నా, నిధులు లేవనే సాకుతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. 2024 అక్టోబర్ 22న రాష్ట్ర పురావస్తు శాఖ ఇంజనీరింగ్ అధికారులు కోటను సందర్శించినా, ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదని గుర్తు చేశారు. ఖిల్లాలో అపారమైన నిక్షపాలు ఉన్నాయనే ఆశతో కొందరు అక్రమ తవ్వకాలు జరిపి ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రభుత్వం స్పందిం చి తవ్వకాలు జరిపిస్తే రాష్ట్రానికున్న అప్పులన్నీ తీరే అవకాశముందని ఆయన అభిప్రాయ పడ్డారు. పర్యాటక శాఖ అధికారులు చారిత్రక సంపదను కాపాడటంలో విఫలమయ్యారని నర్సింగ్‌రావు విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాల్కొండ కోట భూములను ఆక్రమణల నుంచి కాపాడాలని, శిథిలమవుతున్న కట్టడాలను పునరుద్ధరించి పర్యాటక క్షత్రంగా అభివృద్ధి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




# సోమనాథ్ స్ఫూర్తితో ధర్మ పరిరక్షణకు కదలాలి

**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :**
భారతీయ సంస్కృతికి ప్రతీకలైన ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్నాటి కార్తీక్ అన్నారు. సోమనాథ్ ఆలయంపై గజిని మహమ్మద్ దాడి చేసి వెయ్యేళ్లు పూర్తయిన సందర్భంగా, బీజేపీ పిలుపు మేరకు శనివారం నిజామాబాద్ నగరంలోని వినాయక నగర్ మండలం కోటగల్లిలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాటి కార్తీక్ మాట్లాడుతూ.. 1026 జనవరిలో సోమనాథ్ క్షత్రంపై జరిగిన దాడి హిందూ చరిత్రలో ఒక మాయని మచ్చని, అయితే ఎందరో వీరుల త్యాగఫలితంగా ఆ క్షత్రం నేడు వైభవంగా వెలుగొందుతోందని తెలిపారు. ఆలయ పునరుద్ధరణ జరిగి 2026 నాటికి 75 ఏళ్లు పూర్తవుతున్న శుభసందర్భంగా ప్రతి ఒక్కరూ హిందూ ధర్మ పరిరక్షణకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్తీక్ ఆధ్వర్యంలో కాలనీవాసులతో కలిసి ఆలయ ప్రాంగణాన్ని శుద్ధి చేశారు. అనంతరం శివుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. సనాతన ధర్మంపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇపకాయల కిషోర్, ప్రధాన కార్యదర్శి దోర్నాల రవి, నాయకులు వాసం జయ, బల్ల లక్ష్మ, పల్నాటి శ్రీలక్ష్మ, కార్యకర్తలు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి

**- గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర**





**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :**
గ్రామాలే దేశానికి వెన్నెముక అని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాట్ పల్లి నగేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల 'ఆత్మీయ సన్మాన' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ.. సర్పంచులు గ్రామాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి వినయ్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీజీ రాంజీ ఉపాధి చట్టం వల్ల గ్రామాలకు నష్టం జరుగుతుందని, దీనిని వ్యతిరేకిస్తూ సర్పంచులంతా తీర్మానాలు చేసి కేంద్రానికి పంపాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఆర్మూర్ మున్సిపాలిటీలో అన్ని వార్డులను గెలిచి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామన్నారు. అలాగే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో విజయం సాధించి జిల్లా పరిషత్ పీఠాన్ని దక్కించుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి వచ్చిన పలువురు నాయకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏబీ చిన్నా, పట్టణ అధ్యక్షుడు సాయిబాబా, సీనియర్ నాయకులు మార చంద్రమోహన్, మండల అధ్యక్షులు మంద మహిపాల్, రవి ప్రకాష్, భూమేశ్వర్ రెడ్డి, చిన్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు

**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :**
సంక్రాంతి పండుగ వేళ గాలిపటాల ముసుగులో ప్రాణాలు తీసే చైనా మాంజాపై నిజామాబాద్ పోలీస్ యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు శనివారం జిల్లా వ్యాప్తంగా గాలిపటాల దుకాణాలు, స్టేషనరీ షాపులు, తాత్కాలిక విక్రయ కేంద్రాల్లో పోలీసులు మెరుపు తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ.. నిషేధిత చైనా మాంజా విక్రయించినా, నిల్వ చేసినా లేదా రవాణా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మాంజా వల్ల ఎవరికైనా ప్రాణహాని కలిగితే, సంబంధిత విక్రేతలపై హత్యా నేరం కింద కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. గతంలో జరిగిన ఘోర ప్రమాదాలు, ప్రాణ నష్టాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. చైనా మాంజా కేవలం మనుషులకే కాకుండా, మూగ పక్షలకు మరియు పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని పోలీసులు పేర్కొన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, చిన్నారులు ఈ మాంజా వల్ల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలోని మారుమూల ప్రాంతాల్లో కూడా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. నిషేధిత మాంజాను కొనుగోలు చేయవద్దని, ఎవరైనా విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సీపీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు



# క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :** యువత క్రీడల్లో రాణించడం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుడ్యాన్ని పెంపొందించుకోవచ్చని బిఆర్ఎస్ నాయకుడు రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కుర్నాపల్లి గ్రామ యువత కోసం ఏర్పాటు చేసిన క్రికెట్ లీగ్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. క్రీడా స్ఫూర్తితో ఆడి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షంచారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీసేందుకే ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 6 టీములు తలపడుతున్నాయి. విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ప్రథమ బహుమతి రూ. 12,222, ద్వితీయ బహుమతి రూ. 6,666 మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ సాధించిన క్రీడాకారులకు ప్రత్యేక నగదు బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్దాపూర్‌లో అంగన్‌వాడీ భవనానికి భూమిపూజ



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :**
బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో చిన్నారుల సౌకర్యార్థం నిర్మించనున్న నూతన అంగన్‌వాడీ భవనానికి శనివారం గ్రామ సర్పంచ్ పోరెడ్డి గంగాధర్ భూమిపూజ నిర్వహించారు. శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో విద్యా, ఆరోగ్య రంగాల బలోపేతానికి అంగన్‌వాడీ భవన నిర్మాణం ఎంతో దోహదపడుతుందన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు, వారికి ప్రాథమిక విద్యను ఆహ్లాదకరమైన వాతావరణంలో అందించేందుకు ఈ భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రభుత్వ పథకాల అమలుకు గ్రామస్థులందరూ సహకరించాలని ఆయన కోరారు. నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టి, త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సి.సి. కెమెరాలతోనే గ్రామ రక్షణ : భీమ్‌గల్ సి.ఐ. సత్యనారాయణ



**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :** గ్రామాల రక్షణలో సి.సి. కెమెరాలు మూడో కన్నులా పనిచేస్తాయని భీమ్‌గల్ సి.ఐ. పొన్నం సత్యనారాయణ పేర్కొన్నారు. కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ భద్రత కోసం ఏర్పాటు చేసుకున్న సి.సి. కెమెరాల వ్యవస్థను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సి.ఐ. మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో నేరాల అదుపునకు, శాంతి భద్రతల పరిరక్షణకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని తెలిపారు. గ్రామస్తులు చొరవ చూపి సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు నేరస్తులను త్వరగా పట్టుకోవడానికి ఈ కెమెరాలు ఎంతో దోహదపడతాయని వివరించారు. కమ్మర్‌పల్లి ఎస్సై జి. అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో భద్రతను పెంచేందుకు సమిష్టిగా కృషి చేసిన యువతను, పెద్దలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం చేసినందుకు పోలీస్ అధికారులు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పండుగ వేళ జాగ్రత్త.. దొంగలపై కన్నేయండి : సీపీ సాయి చైతన్య

**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :**
సంక్రాంతి సంబరాల కోసం ఊళ్లకు వెళ్లే ప్రజలు ఇళ్ల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య కోరారు. పండుగ సెలవుల్లో తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగలు పడే అవకాశం ఉన్నందున, ప్రజలు పోలీసుల నిబంధనలను తూచా తప్పక పాటించాలని సూచించారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పలు సూచనలు చేశారు. తాము ఊరు వెళ్తున్నామన్న విషయాన్ని ఫేస్‌బుక్, వాట్సాప్ స్టేటస్‌లలో పెట్టవద్దని, ఇది దొంగలకు సమాచారం చేరవేసినట్లవుతుందని హెచ్చరించారు. విలువైన వస్తువులు, నగలు ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో పెట్టుకోవాలని సూచించారు. తాళం వేసి ఊరెళ్లేవారు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని కోరారు. శివారు కాలనీలలో తాళం వేసిన ఇళ్లపై దొంగలు నిఘా వేసే అవకాశం ఉన్నందున కాలనీల వారీగా 'గస్తీ బృందాలను' ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇంట్లో ఒంటరిగా ఉండే మహిళలు, వృద్ధులు అపరిచితుల మాటలను నమ్మి మోసపోవద్దని కమిషనర్ సూచించారు. సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ వాడటం, సి.సి. కెమెరాలను ఆన్‌లైన్ ద్వారా ఎప్పటికప్పుడు గమనించడం ద్వారా ఆస్తి నష్టాన్ని నివారించవచ్చన్నారు. ఇరుగుపొరుగు వారితో సంప్రదింపులు జరుపుతూ ఇంటిని కనిపెట్టి ఉండమని కోరాలన్నారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సీపీ సాయి చైతన్య

**- వారం రోజుల్లో 232 డ్రంకన్ డ్రైవ్ కేసులు**
**- రూ. 22.40 లక్షల జరిమానా.. ఆరుగురికి జైలు**



**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :** మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై నిజామాబాద్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో గడిచిన వారం రోజుల్లో నిర్వహించిన తనిఖీల్లో రికార్డు స్థాయిలో కేసులు నమోదయ్యాయి. ఈ నెల 5 నుండి 9 వరకు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లతో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో చేపట్టిన తనిఖీల్లో మొత్తం 232 మంది పట్టుబడ్డారు. వీరిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం మొత్తం రూ. 22 లక్షల 40 వేలు జరిమానా విధించినట్లు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. పట్టుబడిన వారిలో అతిగా మద్యం సేవించిన ఆరుగురికి కోర్టు వారం రోజుల పాటు జైలు శిక్ష విధించిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని ఆయన సూచించారు.

# జిల్లాలో రెడ్‌క్రాస్ సేవలు భేష్ : ప్రభుత్వ సలహాదారు ప్రశంస



**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :** నిజామాబాద్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు శనివారం ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, రెడ్‌క్రాస్ ముద్రించిన నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం సొసైటీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమెకు కూడా నోట్ పుస్తకాలను అందజేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లాలో చేపడుతున్న వివిధ సేవా పథకాలు, రక్తదాన శిబిరాలు మరియు సామాజిక కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ బుస్సా ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపె రవీందర్, జూనియర్ రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ అబ్బాపూర్ రవీందర్, కార్యదర్శి వరుణ్ బాబు, మోపాల్ మండల ఛైర్మన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నగర అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి : ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :** నిజామాబాద్ నగరంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అధికారులను ఆదేశించారు. శనివారం తన కార్యాలయంలో పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అమృత్-2 పథకం కింద చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మ్యాన్‌హోల్స్ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే వాటర్ వర్క్స్, వాటర్ ట్యాంకుల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తాగునీటి సరఫరా వ్యవస్థను త్వరితగతిన మెరుగుపరచాలని ఆదేశించారు. టీయూఎఫ్ఐడిసి నిధులు రూ. 60 కోట్లతో ప్రతి డివిజన్‌కు కోటి రూపాయల చొప్పున చేపట్టే సి.సి. రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. రామర్తి చెరువు సుందరీకరణ పనులను వేగవంతం చేసి ప్రజలకు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ తిరుపతి, మున్సిపల్ ఇంచార్జి ఈఈ నాగేష్ రెడ్డి, ఏఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# కాలం చెల్లిన ఆహార ఉత్పత్తుల విక్రయంపై అధికారులు చర్యలు తీసుకోవాలి




**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :** కాలం చెల్లిన కూల్ డ్రింక్స్, చిప్స్ ప్యాకెట్లు, బాదాం మిల్క్ విక్రయిస్తూ సామాన్య ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న దుకాణదారులపై, హోల్‌సేల్ సరఫరాదారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ నిజామాబాద్ జిల్లా చైర్మన్ డాఖా దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. ఇటీవల బీమ్‌గల్ పట్టణంలో ఓ వినియోగదారుడు కూల్ డ్రింక్స్, చిప్స్ ప్యాకెట్లు కొనడానికి వెళ్లగా, అవి ఎక్స్‌పైరీ డేట్ దాటిపోయినవిగా గుర్తించారు. ఈ విషయం తెలుసుకున్న దుర్గాప్రసాద్ వెంటనే స్పందించి, జిల్లా అధికారులతో మాట్లాడారు. మార్కెట్‌లో యథేచ్ఛగా సాగుతున్న ఇటువంటి అక్రమ విక్రయాలపై విచారణ జరిపించాలని కోరారు. ముఖ్యంగా చిన్న పిల్లలు ఇష్టంగా తినే చిప్స్, బాదాం మిల్క్ వంటి ఉత్పత్తులు కాలం చెల్లినవి వాడటం వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం లాభార్జనే ధ్యేయంగా ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్న వ్యాపారుల లైసెన్స్‌లు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇకనైనా అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, కల్తీ మరియు కాలం చెల్లిన ఉత్పత్తులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు




**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :** కమ్మర్‌పల్లి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆడెం గంగాప్రసాద్ జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గంగాప్రసాద్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ వేడుక కార్యకర్తల మధ్య ఎంతో ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివన్నోళ్ల శివ కుమార్, జిల్లా కార్యదర్శి తక్కూరి దేవేందర్, మోర్తాడ్ మండల అధ్యక్షుడు ముత్యాల రాములు, జిల్లా కిసాన్ ఖేత్ ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్ పాల్గొన్నారు. వీరితో పాటు హాసాకొత్తూర్ సర్పంచ్ రేవతి గంగాధర్, నాయకులు సల్లూరి గణేష్, నిమ్మ ప్రసాద్, బుచ్చి మల్లయ్య, అవారీ సత్యం, పాషా మరియు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజాబాట




**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :** విద్యుత్ వినియోగదారుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ శనివారం పత్తేపూర్ గ్రామంలో ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు గ్రామస్థులతో ముఖాముఖి మాట్లాడి విద్యుత్ సరఫరాలో తలెత్తుతున్న అంతరాయాలు, లో-ఓల్టేజీ సమస్యలు బిల్లులకు సంబంధించిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని, వర్షాకాలం మరియు గాలివానల సమయంలో విద్యుత్ తీగలతో జాగ్రత్తగా ఉండాలని భద్రతపై అవగాహన కల్పించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా ఫిర్యాదుల కోసం ప్రభుత్వం కేటాయించిన 1912 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూర్ అహ్మద్, సీనియర్ నాయకుడు గౌస్, విద్యుత్ శాఖ ఏఈ మరియు ఇతర సిబ్బందితో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు సాయిప్రసన్న

**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :** న్యూఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు నిజామాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారిణి సాయిప్రసన్న ఎంపికైంది. ఈ మేరకు శనివారం నిజామాబాద్ అమెచ్యూర్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ వివరాలను వెల్లడించారు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో సాయిప్రసన్న సబ్ జూనియర్ 32 కేజీల విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయంతో ఆమె జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఢిల్లీలో జరగనున్న జాతీయ టోర్నీలో ఆమె పాల్గొననుంది. జిల్లా పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టేలా రాణించాలని ఆశిస్తూ జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు బస్వా లక్ష్మనర్సయ్య క్రీడాకారిణిని ప్రత్యేకంగా అభినందించారు.

# నేడు మున్నూరు కాపు ప్రజాప్రతినిధులకు సన్మానం

**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులుగా, వార్డు సభ్యులుగా గెలుపొందిన మున్నూరు కాపు సామాజిక వర్గ ప్రజాప్రతినిధులను ఆదివారం సన్మానించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ తెలిపారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఆదివారం ఉదయం నగరంలోని ఆర్ ఆర్ చౌరస్తా నుంచి శివాజీనగర్‌లోని శంకర్ భవన్ పాఠశాల వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను సామాజిక వర్గం తరపున ఘనంగా సన్మానిస్తామని తెలిపారు. తమ సామాజిక వర్గం నుంచి గెలుపొందిన వారు గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సంజయ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# చైనా మాంజా విక్రయిస్తే హత్యానేరం కేసులు : సీఐ సత్యనారాయణ గౌడ్



**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :** సంక్రాంతి పండుగ జరుపుకోవడానికి ఊళ్లకు వెళ్లే ప్రజలు ఇళ్ల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని భీమ్‌గల్ సీఐ సత్యనారాయణ గౌడ్ సూచించారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున పలు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. బంగారం, నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలి. ఇళ్లకు సాధారణ తాళాలకు బదులు సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ వాడటం శ్రేయస్కరం. సీసీ కెమెరాలు ఉన్నవారు ఆన్‌లైన్ ద్వారా ఇంటిని పర్యవేక్షించాలి. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. తాళం వేసి ఊరెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇస్తే గస్తీ పెంచడానికి వీలవుతుందని తెలిపారు. గాలిపటాల కోసం నిషేధిత చైనా మాంజాను విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపుతామని సీఐ హెచ్చరించారు. ఈ మాంజా వల్ల ఎవరికైనా ప్రాణహాని కలిగితే విక్రేతలపై నేరుగా హత్యానేరం కింద కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. పక్షులు, జంతువుల ప్రాణాలకు కూడా ముప్పు ఉన్నందున, ప్రజలు సహజసిద్ధమైన దారాలనే వాడాలని విజ్ఞప్తి చేశారు.

# ఆదర్శ గ్రామాలే లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలి

**- కమ్మర్‌పల్లి మండల సర్పంచులకు లైన్స్ క్లబ్ ఘన సన్మానం**











**నిజామాబాద్ జిల్లా జనవరి 10(డీడీ9 వార్త) :** నూతనంగా ఎన్నికైన సర్పంచులు తమ గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది, ప్రజల మన్ననలు పొందాలని లైన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్‌పల్లి అధ్యక్షుడు లుక్క గంగాధర్ పిలుపునిచ్చారు. శనివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నూతన సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులందరూ హాజరై సన్మానాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ.. సర్పంచులు తమకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, గ్రామాల్లోని సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలని కోరారు. రానున్న కాలంలో ఆయా గ్రామాల్లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లతో పాటు పలు సామాజిక, సంక్షేమ కార్యక్రమాలను క్లబ్ తరపున చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి రేవతి నలిమెల గంగాధర్, కోశాధికారి తెడ్డు రమేష్, వైస్ ప్రెసిడెంట్ నోముల నరేందర్ పాల్గొన్నారు. వీరితో పాటు పాలేపు నరసయ్య, హైమద్, చింత ప్రదీప్, సుంకరి విజయ్ కుమార్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నేను డాక్టర్‌ని.. సిస్టర్‌ను కాను

## విలేకరికి శ్రీలీల ఫన్నీ రిప్లై

టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల ప్రస్తుతం తన కోలీవుడ్ డెబ్యూ మూవీ 'పరాశక్తి' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్ సరసన ఆమె నటించిన ఈ చిత్రం శనివారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ చిత్ర ప్రమోషన్స్ కోసం కేరళలోని కొచ్చికి శ్రీలీల వెళ్లగా.. అక్కడ జరిగిన ప్రెస్ మీట్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. సినిమా ప్రమోషన్స్ సందర్భంగా ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను ఫ్లర్ట్ చేస్తూ సరదాగా అడిగిన ప్రశ్నలు, దానికి ఆమె ఇచ్చిన క్యూట్ రియాక్షన్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను పలకరిస్తూ మీకు తమిళం వచ్చా అని అడగగా, ఆమె అవును వచ్చు అని సమాధానమిస్తుంది. అనంతరం ఆ రిపోర్టర్ శ్రీలీల అందాన్ని పొగుడుతూ.. మిమ్మల్ని మొదటిసారి నేరుగా చూస్తున్నాను, మీరు చాలా అందంగా ఉన్నారు అని చెప్పడంతో ఆమె ఒక్కసారిగా సిగ్గుపడుతూ నవ్వేశారు. అయితే వెంటనే ఆ రిపోర్టర్ ట్విస్ట్ ఇస్తూ.. మీరు నాకు ఒక సిస్టర్ లాగా అనిపిస్తున్నారు అని అనడంతో, శ్రీలీల తనదైన శైలిలో.. తాను మెడికల్ స్టూడెంట్ అన్న విషయాన్ని గుర్తు చేస్తూ.. నేను డాక్టర్‌ను, సిస్టర్‌ను (నర్సును) కాదు అంటూ చమత్కరించారు. శ్రీలీల ఇచ్చిన ఈ ఫన్నీ కౌంటర్‌తో అక్కడ నవ్వులు పూశాయి. ప్రస్తుతం ఈ క్యూట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# నాన్నే నా దేవుడు..

## తండ్రిపై ప్రేమను చాటుకున్న అల్లు అర్జున్




ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ 77వ పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమారుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు. తన జీవితంలో దేవుడికి అత్యంత దగ్గరైన వ్యక్తి తన తండ్రేనంటూ ఆయనపై ఉన్న ప్రేమను, గౌరవాన్ని చాటుకున్నారు. ఈ మేరకు తన తండ్రితో కలిసి కొత్తగా ప్రారంభించిన అల్లు సినిమాస్ వద్ద దిగిన ఒక అందమైన ఫొటోను అల్లు అర్జున్ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. "పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న. నా జీవితంలో దేవుడికి అత్యంత దగ్గరైన వ్యక్తి మీరే. మీరు ఎల్లప్పుడూ ఆనందంగా జీవించాలి" అని తన పోస్టులో పేర్కొన్నారు.

గీతా ఆర్ట్స్ వ్యవస్థాపకుడిగా అల్లు అరవింద్ టాలీవుడ్‌లో అత్యంత విజయవంతమైన నిర్మాతల్లో ఒకరిగా పేరుగాంచారు. ఆయన నిర్మించిన చిత్రాలలో 'పసివాడి ప్రాణం', 'జల్సా', 'గజని', 'మగధీర', 'సరైనోడు', 'అల వైకుంఠపురములో' వంటి ఎన్నో బ్లాక్‌బస్టర్లు ఉన్నాయి. ఇక అల్లు అర్జున్ కెరీర్ విషయానికొస్తే, ఆయన ప్రముఖ దర్శకుడు సుకుమార్ దర్శకత్వం వహించిన 'పుష్ప 2: ది రూల్ల చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం ఆయన పలు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. దర్శకుడు త్రివిక్రమ్‌తో కలిసి ఒక పౌరాణిక చిత్రంలో నటించనుండగా, ఇది 2027 ఫిబ్రవరిలో సెట్స్ పైకి వెళ్లనున్నట్లు సమాచారం. దీంతో పాటు 'పుష్ప3' సుకుమార్ దర్శకత్వంలో రానుంది. అలాగే స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో ఓ భారీ చిత్రంలో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది.

# టిక్కెట్ల ధరల పెంపునకు సర్కార్ గ్రీన్ సిగ్నల్




## 12 వస్తోన్న మనశంకరవరప్రసాద్ గారు

'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో స్పెషల్ ప్రీమియర్‌తో పాటు, టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జనవరి 11న స్పెషల్ ప్రీమియర్‌కు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ షో టికెట్ ధరను రూ.600గా నిర్ణయించింది. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య షోను ప్రదర్శించాల్సి ఉంటుంది. జనవరి 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు సింగిల్ స్క్రీన్‌లో రూ.50 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.100 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని తెలుపుతూ జీవో జారీ చేసింది. ఈ చిత్రం టికెట్ ధరలు పెంచుకునేందుకు ఇప్పటికే ఏపీలో గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అక్కడ స్పెషల్ ప్రీమియర్ షో టికెట్ ధర రూ.500 కాగా (జీఎస్టీతో కలిపి).. సింగిల్ స్క్రీన్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.125 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశాన్ని ఏపీ ప్రభుత్వం కల్పించింది. చిరంజీవి సరసన




## ప్రజల జేబులు కొల్లగొట్టిన రాజాసాబ్

# తొలిరోజే 112 కోట్లు వసూళ్లు

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో రూపొందిన హారర్ కామెడీ చిత్రం 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ సినిమా మొదటి రోజు వసూళ్లపై చిత్రబృందం తాజాగా స్పందించింది. ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. దీంతో ఈ సినిమా తొలి రోజున ప్రపంచవ్యాప్తంగా రూ. 112 కోట్ల మార్కును దాటేసి సరికొత్త రికార్డులను నెలకొల్పింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. బాహుబలి 2, సాహో, ఆదిపురుష్, సలార్, మరియు కల్కి చిత్రాల తర్వాత ప్రభాస్ ఖాతాలో చేరిన ఆరో రూ. 100 కోట్ల ఓపెనర్ ఇది. దీంతో ఇండియాలో ఈ ఘనత సాధించిన ఏకైక హీరోగా ప్రభాస్ చరిత్ర సృష్టించారు. తెలుగు రాష్ట్రాల్లో రూ. 58 కోట్ల వసూళ్లను సాధించగా.. కర్ణాటక / ఇతర రాష్ట్రాలలో రూ. 18 కోట్లు, ఓవర్సీస్‌లో రూ.36 కోట్లు రాబట్టినట్లు సమాచారం.

------

# 'శ్రీనివాస మంగాపురం' ఫస్ట్ లుక్

## ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి టాలీవుడ్‌లోకి జయకృష్ణ ఎంట్రీ

సూపర్ స్టార్ మహేశ్ బాబు కుటుంబం నుంచి మరో హీరో టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నాడు. మహేశ్ బాబు అన్నయ్య, దివంగత నటుడు రమేశ్ బాబు కుమారుడు ఘట్టమనేని జయకృష్ణ హీరోగా ఎంట్రీ ఇస్తుండడం తెలిసిందే. జయకృష్ణ నటిస్తున్న తొలి చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను మహేశ్ బాబు శనివారం సోషల్ మీడియా వేదికగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయకృష్ణకు, చిత్ర బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. "'శ్రీనివాస మంగాపురం' ఫస్ట్ లుక్ విడుదల చేయడం సంతోషంగా ఉంది. హీరోగా పరిచయమవుతున్న జయకృష్ణకు ఆల్ ది బెస్ట్. బలమైన టీమ్, ఆసక్తికరమైన ఆరంభం.. చిత్ర యూనిట్ మొత్తానికి నా శుభాకాంక్షలు" అని మహేశ్ బాబు తన పోస్టులో పేర్కొన్నారు. ఈ చిత్రానికి '=శ 100' ఫేమ్ అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. వైజయంతీ మూవీస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, సీకే పిక్చర్స్ వంటి ప్రఖ్యాత నిర్మాణ సంస్థలు ఈ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉన్నాయి. ఘట్టమనేని మూడో తరం వారసుడి ఎంట్రీ, దానికి తోడు ఇంత పెద్ద టీమ్ తోడవ్వడంతో సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయి.



# సంక్రాంతికి అమెజాన్‌లో దండోరా రిలీజ్




తెలంగాణ పల్లెటూరి నేపథ్యం, కుల వివక్ష వంటి సున్నితమైన సామాజిక అంశంతో తెరకెక్కిన 'దండోరా' చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమాపై, విడుదలకి ముందు నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని పెంచాయి. అయితే థియేటర్‌లలో అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం జనవరి 14 నుంచి తెలుగుతో పాటు తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతుంది. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించగా.. మురళీకాంత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తెలంగాణలోని తుళ్లూరు అనే గ్రామం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఆ ఊరిలో కుల వివక్ష వేళ్లూనుకుపోయి ఉంటుంది. ఎంతలా అంటే, తక్కువ కులానికి చెందిన వారు మరణిస్తే వారి అంత్యక్రియలు కూడా ఊరికి దూరంగా, ఎవరికీ కనిపించని చోట నిర్వహించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అగ్ర కులానికి చెందిన రైతు శివాజీ (శివాజీ) హఠాత్తుగా మరణిస్తాడు. అయితే కొన్ని కారణాల వల్ల ఆయన శవాన్ని అగ్రకుల స్మశాన వాటికలో దహనం చేయడానికి వీల్లేదని ఆ కుల పెద్దలు అడ్డుతగులుతారు. దీంతో తన తండ్రికి గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించాలని కొడుకు విష్ణు (నందు), కూతురు సుజాత (మనికా చిక్కాల), ఊరి సర్పంచ్ (నవదీప్) కలిసి పోరాటం మొదలుపెడతారు. అయితే సొంత కులమే శివాజీని ఎందుకు వెలివేసింది? తక్కువ కులానికి చెందిన రవి (రవికృష్ణ) హత్యకు, ఈ కుల రాజకీయాలకు సంబంధం ఏంటి? వేశ్య శ్రీలత (బిందుమాధవి) పాత్ర శివాజీ జీవితాన్ని ఎలా మార్చింది? చివరికి శివాజీ అంత్యక్రియలు సజావుగా సాగాయా లేదా? అనేదే మిగతా కథ.